### భూ నిర్వాసితుల పట్ల

# ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తే సహించం




కొనసాగుతున్న భూనిర్వాసితుల దీక్షలు

**నారాయణపేట టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరిస్తే సహించమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి, భూనిర్వాసితుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి హెచ్చరించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు వద్ద చేపట్టిన భూనిర్వాసితుల రిలే దీక్షలు ఆదివారంతో 48వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూముఖ్యమంత్రి మన వారే. మన జిల్లా వారే కానీ భూ నిర్వాసితులకు న్యాయం జరగపోవడం ఏమిటని అన్నారు. రాష్ట్రంలో భూనిర్వాసితుల కు ఇస్తున్న పరిహారం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు న్యాయమైనా పరిహారం ఇవ్వటం లేదన్నారు. నారాయణపేట జిల్లా పై వివక్షత ప్రదర్శిస్తున్నారన్నారు. అన్ని విధాలుగా వెనుకబాటుకు గురి అయినా నారాయణపేట జిల్లాకు ప్రాజెక్ట్ కావాలి. నీళ్లు రావాల్సిందే. అదే సందర్భములోభూనిర్వాసితులకు న్యాయమైనా పరిహారం అందివ్వాలన్నారు. ఈ దీక్షలలో భూనిర్వాసితుల సంఘం గౌరవ అధ్య క్షులు వెంకట్రామిరెడ్డి అధ్యక్షులు మచ్చందర్, గోపాల్, బలరాం, భూనిర్వాసితుల సంఘం ఉపాధ్యక్షులు ధర్మరాజు గౌడ్, గోపాల్ రెడ్డి, అంజి, అంజప్ప, నర్సిములు తదితరులు ఉన్నారు.

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీ డీకే అరుణ

## పదిహేను రోజుల కోసారి వస్తా

### ఆగిపోయిన అభివృద్ధిని పునరుద్ధరిస్తా

### గద్వాల ప్రజలకు భరోసా ఇచ్చిన ఎంపీ డీకే అరుణ

**గద్వాల టౌన్ ఆగస్టు 31, ప్రభాతవార్త:** గద్వాల ప్రాంత అభివృద్ధి కోసం పదిహేను రోజులకు ఓసారి గద్వాలకు వస్తానని, ఆగిపోయిన అభివృద్ధిని పునరుద్ధరణ చేస్తానని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ గద్వాల ప్రజలకు భరోసా ఇచ్చారు. పట్టణంలోని ఆదివారం అనంత కన్వెన్షన్ హాల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గురువందన కార్యక్రమానికి డీకే అరుణ, ఉపాధ్యాయ ఎంఎల్సీ ఏవిఎన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీ డీకేఅరుణ మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కుంటుపడిందనీ, గద్వాల ఎమ్మెల్యేగా నేను చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడేమీ కనబడటం లేదనీ ఆమె అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో గద్వాల అభివృద్ధికి దూరమైందని, పాలకుల దోపిడీకి గురవుతోందనీ, నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ఇక్కడ మరేమీ కనిపించడం లేదన్నారు. ఒకప్పుడు అభివృద్ధికి కేరాఫ్‌గా ఒక వెలుగు వెలిగిని గద్వాల ఇప్పుడు అభివృద్ధి అన్న పదానికి అమడ దూరంలో కొట్టుమిట్టాడుదోందన్నారు. జిల్లాలో ఎక్కడ చూసినా చిద్రమైన రోడ్లే కనిపిస్తున్నాయనీ, ఈ ప్రాంత బిడ్డగా ఈ పరిస్థితిని నేను చూస్తూ ఉండలేనన్నారు. ఈప్రాంతనేతగా నమ్మిన ప్రజలకోసం నావంతు కృషి చేస్తాననీ, నడిగడ్డకు మళ్లీ పూర్వవైభవం తీసుకోస్తానని డీకే అరుణ అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపబర్చిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తపస్ స్టేట్ ప్రెసిడెంట్ హనుమంతరావు, జిల్లా ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ ఐ శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

### పుట్టగొడుగుల్లా

# వెంచర్లు..



- నిబంధనలకు నీళ్లు..
- ధనార్జనే ధ్యేయంగా రియల్ ఎస్టేట్లు
- పబ్లిసిటీ ఘనం..
- పర్మిషన్లు మాత్రం శూన్యం
- అనుమతుల్లేకుండా
- రియల్టర్ల అమ్మకాలు..
- 10శాతం కేటాయించకుండా
- మున్సిపాలిటీ ఆదాయానికి గండి

**భూత్పూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** భూములు, ప్లాట్లకు రెక్కలొస్తున్న ప్రస్తుత తరణంలో భూత్పూర్ పట్టణంలో వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పంటలు పండించే వ్యవసాయోగ్యమైన వ్యవసాయ భూములు కాస్త వెంచర్లుగా మారుతున్నాయి. రియల్ ఎస్టేట్ భూములు, రియల్టర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. డీటీసీపీకి కేవలం దరఖాస్తు చేసుకుని వెంచర్లేర్పాటు చేసి వారి నుంచి అనుమతులు రాకముందే దరఖాస్తు చేసుకున్నామని చెబుతూ వాటిని అమ్ముతూ రియల్టర్లు కోట్లు ఘడిస్తున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. ఓ వెంచర్ రూపొందించాలంటే సంబంధిత మున్సిపాలిటీ, గ్రామపంచాయతీకి 10శాతం భూమి లేదా ప్లాట్లను కేటాయించి మిగతాది వెంచర్ చేయాల్సి ఉంటుంది. ఈ పదిశాతం భూమిలో పార్కులు, టెంపుల్, స్కూల్, ఆసుపత్రిలేర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇవేవి లేకుండానే ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న రియల్టర్లు నిబంధనలకు నీళ్లొదులుతూ, సంబంధిత మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ 10శాతం భూమిని, ప్లాట్లను కూడా విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటున్నారన్న ఆరోపణలు స్థానికు ల నుంచి బాహాటంగా వినవస్తున్నాయి. భూ త్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూంలో వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. తెలిసి నవి దాదాపుగా 22 వెంచర్లుండగా తెలియనివి పదుల సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. వీటిలో కొన్నింటికి ఐదారు వెంచర్లు తిరస్కారానికి గురై నట్లు స్పష్టంగా గోచరిస్తోంది. కొన్ని వెంచర్లుకు స్పష్టమైన అనుమతులు కూడా లేవని తెలు స్తోంది. ఓ వెంచర్ చేయాలంటే స్పష్టమైన లేవౌ ట్, నాలాబంధీ, టెన్ పర్సంట్ ల్యాండ్, రోడ్డు సౌకర్యం, వాటర్ ట్యాంక్ నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థలాంటివి స్పష్టంగా ఉండాలి. కొందరు రియల్టర్లు ఈ నిబంధనలకు నీళ్ళొదిలి, ధనార్జనే ధ్యేయంగా అడ్డందిడ్డంగా లేవౌట్లు చేసి విక్రయిస్తూ లాభాలు ఘడిస్తున్నట్లు తెలుస్తోంది. భూత్పూర్ మున్సిపాలిటీలోని 22వెంచర్లను పరిశీలిస్తే, అమిస్థాపూర్ శివారులోని సర్వే నెంబరు 52పిలోని ఓపెన్ ప్లాట్ వెంచర్ పర్మిషన్ కోసం 2021లో దరఖాస్తు చేసుకున్నారు. భూత్పూర్ పట్టణం నేషనల్ హైవే-44కు సమీపంలో జడ్చర్ల రోడ్‌లోని సర్వే నెంబరు 169పి, 170పిలలో నలుగురు రియల్టర్లు దాదాపుగా ఐదెకరాల భూమిని వెంచర్లు చేసి 2021లో వెంచర్ అప్రూవల్ కోసం అభ్యర్థనలు చేసుకున్నారు. అమిస్తాపూర్‌లో సర్వేనెంబర్ 208/3ఎ/2/1/1లో వెంచరు 2022లో తయారైంది. ఇదే అమిస్తాపూర్‌లో 52పిలో మరో వెంచర్ తయారు చేశారు. దీంట్లో మొదటి వెంచర్‌జెక్టుకాగా, మరో వెంచర్ అప్రూవల్‌లో ఉన్నట్లు తెలిసింది. అమిస్తాపూర్ లోనే సర్వే నెంబర్లు 362పి, 372, 374, 375, 458, 459లలో భారీ వెంచర్ 2022లో ఏర్పాటైంది. అమిస్తాపూర్ శివారులోనే సర్వే నెంబర్లు 252/ఎ/2/1, 252/ఎ/1/3, 252/ఎ/1/2, 252/ఎ/2/2 మరో భారీ వెంచర్ 2022లో ఏర్పాటు చేశారు. అమిస్తాపూర్‌లోనే సర్వే నెంబర్166/1అలో మరో వెంచర్ 2022లో ఏర్పాటు చేసుకున్నారు. భూత్పూర్‌లో సర్వే నెంబర్లు 38/పి, 39/పి, 40/పిలలో మరో వెంచరును 2022లో ఏర్పాటు చేశారు. అమిస్తాపూర్‌లోనే సర్వే నెంబర్ 118 పార్ట్ వెంచర్ 2022లోనే ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. అమిస్తాపూర్‌లోనే సర్వే నెంబర్లు 208/3ఎ/2/2, 208/3ఎ/2/1/2, 208/3 ఎ/1/2/2, 208/ 3ఎ/1/2/1, 208/3ఎ/1/1, 208/3ఎ/2/1/1లలో భారీ ఎత్తున వెంచర్ 2022లో తయారైంది. అమిస్తాపూర్‌లోనే సర్వే నెంబర్ 500/పిలో 2022లో వెంచర్నేర్పాటు చేశారు. ఇదే గ్రామంలోని సర్వే నెంబర్లు 511/పార్ట్, 512/పార్ట్‌లతో 2023లో వెంచర్ తయారైంది. అమిస్తాపూర్‌లోనే 500/పిలో ఓ వెంచర్ 2023లో ఏర్పాటు చేశారు. భూత్పూర్‌లోని 334/పిలో ఓ వెంచర్ 2023లో ఏర్పాటైంది. అమిస్తాపూర్ లోని 496/2ఎయు/1, 496/2ఎఈ/1, 496/2ఎఈఈలలో వెంచర్ ఏర్పాటైంది. అమిస్తాపూర్‌లోనే సర్వేనెంబర్లు 180/పి, 181/పి1, 182/పి, 179/పి, 214/పిలలో వెంచర్ 2023లో వెంచర్ ఏర్పాటు చేశారు. అమిస్తాపూర్‌లోని 496/2ఎయు/1, 4962ఎఈ/1, 496/1ఎఈఈ కూడా ఇదే సంవత్సరంలో ఏర్పాటు చేశారు. ఇదే గ్రామంలో 528/పి, 529/పిలలో మరో వెంచర్ 2023లో ఏర్పాటు చేశారు. భూత్పూర్‌లో సర్వేనెంబర్ 64/పిలో వెంచర్ ఇదే సంవత్సరంలో ఏర్పడింది. 334/పిలో మరో వెంచర్‌ను ఏర్పాటు చేశారు. ఇదే భూత్పూర్‌లో మరో వెంచర్ 38/పి, 39/పి, 40/పి 2023లో ఏర్పాటు చేశారు. భూత్పూర్, అమిస్తాపూర్‌లలో గతేడాది ఓ భారీగా మూడు వెంచర్లతో పాటు ఈ ఏడాది భూత్పూర్, అమిస్తాపూర్‌లలో మరో రెండు వెంచర్లు ఏర్పాటయ్యాయి. ఇవే కాకుండా అమిస్తాపూర్, సిద్దయ్యపల్లి, భూత్పూర్‌లో కొత్తకొత్త వెంచర్లను రియల్టర్లు ఏర్పాటు చేసినట్లు సమాచారం. పై వెంచర్లలో ఆరు వెంచర్లు తిరస్కారానికి గురయినట్లు తెలిసింది. అమిస్తాపూర్ శివారులో కొత్తగా సర్వే నెంబర్లు 483, 484, 485లలో వెంచర్లనేర్పాటు చేస్తున్నారు. సంబంధిత అధికారులు అనుమతుల్లేని వెంచర్లపై కొరఢా ఝుళిపించాల్సిన అవసరముందని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


అమిస్తాపూర్ శివారులో నేషనల్ హైవేకు కూతవేటు దూరంలో ఏర్పాటు చేస్తున్న నూతన వెంచర్



భూత్పూర్‌కు సమీపంలో జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న కొత్త వెంచర్

# ప్రాజెక్టులకు జలకళ

- ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణమ్మ
- జలాశయాలకు భారీ ఇన్‌ఫ్లో..
- 202టీఎంసీలకు చేరిన శ్రీశైలం డ్యాం
- కొనసాగుతున్న విద్యుదుత్పత్తి



శ్రీశైలం డ్యాం నుంచి విడుదలవుతున్న నీరు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 31, ప్రభాతవార్త :** కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తున్నది. కర్ణాటకలోకి ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలు నిండుకుండలను తలపిస్తున్నాయి. ఉమ్మడి పాలమూరు వరప్రదాయిని జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులకు భారీ వరద వచ్చి చేరుతున్నది. జలాశయానికి 2,14,000ఇన్‌ఫ్లో నమోదు కాగా, 24గేట్లు ఎత్తి దిగువకు 1,65,984క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.689టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. జూరాల ఎడమ కాలువకు 390, కుడి కాలువకు 390, నెట్టెంపాడుకు 759క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తంగా అవుట్‌ఫ్లో 1,98,437క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది. 882అడుగులకు చేరిన శ్రీశైలం శ్రీశైలం డ్యాం నిండుకుండను తలపిస్తున్నది. గత నాలుగు రోజులుగా 10గేట్ల ద్వారా నిరంతరంగా దిగువకు నీటిని విడుదల చేస్తుండగా సోమవారం సాయంత్రం 6గంటల సమాచారం మేరకు 10గేట్లను 10అడుగులు మేర ఎత్తి నీటి విడుదల చేశారు. డ్యాం నీటిమట్టం 885అడుగులకు గాను 882.60అడుగులకు చేరింది. డ్యాం సామర్థ్యం 215.8070టీఎంసీలకు 202.5056 టీఎంసీలకు చేరింది. జలాశయానికి జూరాల గేట్ల ద్వారా 1,65,984క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 62,580క్యూసెక్కులు వరద వచ్చి చేరుతున్నది. డ్యాం నుంచి పవర్‌హౌజ్‌ను 65,552క్యూసెక్కులు, శ్రీశైలం గేట్ల నుంచి 2,69,730క్యూసెక్కులు విడుదల చేయగా మొత్తంగా 3,35,282క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా, 3,00,976క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదైంది.




రైతులకు సూచనలు చేస్తున్న ఏఎస్ఐ

## పోలీస్ పహారాలో యూరియా పంపిణీ

**చిన్న చింతకుంట, ఆగస్టు 31 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల్లో రైతన్నలు తమ పంటలకు సరిపడా యూరియా దొరకక అవస్థలు పడుతున్నాడు. జిల్లాలో సింగిల్ విండో, ఆగ్రో రైతు సేవ కేంద్రాలు, ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాలలో ఇలా యూరియా వచ్చిందంటే అలా రైతన్నలు ఎగబడుతున్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆగ్రో రైతు సేవ కేంద్రం2 దుకాణానికి ఒక లారీ యూరియా రావడంతో రైతులు ఉదయం నుంచి దుకాణం ముందు గుమ్మిగూడారు. మధ్యాహ్నం పోలీసులు రైతులకు సూచనలు అందించి వరుస సంఖ్యలో టోకెన్లు ఉన్న ప్రతి రైతుకు రెండు బస్తాల చొప్పున యూరియాను అందించారు. పోలీసులు ఉంటేనే యూరియా పంపిణీ జరిగేటట్లు పరిస్థితి మారిందని రైతులు వాపోతున్నారు. ఏది ఏమైనా చిన్న, సన్నకారు రైతులే యూరియా కోసం దుకాణాల ముందు పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



## ఆదియోగి సెటప్‌లో వినాయకుడు

**ధన్వాడ, ఆగస్టు 31 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలో పలు వినాయక మండపాల వద్ద ఆయా ఉత్సవ కమిటీలు వారు వినాయకులను ప్రత్యేక ఆకర్షణలతో తయారుచేసి నిత్య పూజలు చేస్తున్నారు. వినాయక మండపాల వద్ద నిత్య పూజతో పాటు అన్నదాన కార్యక్రమాలను చేపడుతున్నారు. మండల కేంద్రమైన ధన్వాడలో వినూత్న ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక అలంకరణలో ఏర్పాటు చేశారు. ఆదియోగి సెటప్‌లో మట్టి వినాయకుని ప్రతిష్టించారు. ఆదియోగి సెటప్‌లో వినాయక మండపం ఏర్పాటు చేయడంతో భక్తులు పెద్ద ఎత్తున వచ్చి వినాయకుని దర్శించుకోవడమే కాక మండపం యొక్క అలంకరణను తమ సెల్ ఫోన్‌లో దింపుకొని అబ్బా ఇంత ముద్దుగా అలంకరణ చేశారు కదా అంటూ పలువురు అభినందిస్తున్నారు. వినూత్న ఫ్రెండ్స్ ప్రతి ఏడాది వినాయకుని వినూత్నంగానే ఏర్పాటు చేయడం విశేషం. ధన్వాడలో పలు వినాయక కమిటీల వారు మట్టి వినాయకులకే ప్రాధాన్యత ఇచ్చారు. రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుల వద్ద ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించి నిత్య పూజలు చేస్తున్నారు అదేవిధంగా బీసీ కాలనీలో వాయుపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద సైతం మట్టి వినాయకుని ఏర్పాటు చేసి ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముదిరాజ్ సంఘం, నాయి బ్రాహ్మణ సేవా సంఘం, కంచుకోట, శ్రీరామ్ నగర్, యంగ్ ధృవ స్టార్‌తో పాటుగా కమిటీల వారు వినాయకులను ఏర్పాటు చేశారు.


### రైతులకు పోడు భూముల

# పట్టాలు ఇచ్చిన ఘనత కెసిఆర్‌దే

- నీళ్లను ఒడిసిపట్టి జలరాశులను
- పెంపొందించింది కెసిఆర్
- నిండు కుండలా మారిన కుంటలను
- సందర్శించి జలపూజలు చేసిన మాజీ మంత్రి
- స్వయంగా రైతులతో కలసి ట్రాక్టర్
- నడిపిన నిరంజన్ రెడ్డి



గంగమ్మకు పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ట్రాక్టర్ నడుపుతూ నీటి కుంటలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి

**వనపర్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** వనపర్తి మండలం తిరుమలయ్య గుట్ట ఫారెస్ట్ నందు నిర్మించిన తిరుమలయ్య కుంట పెద్దగూడెం తండా ధీద్య కుంటలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం నాయకులు, రైతులతో కలసి సందర్శించి నిండుకుండలా నీళ్లతో నిండిన జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ హయాములో ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి వృథా కాకుండా నీళ్లను ఎక్కడికక్కడ చెక్ డ్యాంలు, కుంటలు నిర్మించి కాపాడిన ఘనత కె.సి.ఆర్ ది అని కొనియాడారు. తన హయాములో తిరుమలయ్య గుట్ట అటవీ ప్రాంతములో ఉన్న చిన్న కుంటను పెద్దగూడెం తండా ధీద్య కుంటను ఆధునీకరించి చెరువులను తలపించే విధంగా పునర్నిర్మించామని అన్నారు. ఈ కుంటలవల్ల చాలా ఏండ్లుగా గిరిజన రైతులు తమ సొంత పొలాలతో పాటు పోడు భూములను సాగు చేసుకొనేవారని ఆనాటి పరిస్థితులలో నీళ్ల లేక చాలా ఇబ్బంది పడేవారని ఈ కుంటల నిర్మాణంతో రైతులకు సాగునీరుతో పాటు ఆటవి జీవులకు త్రాగునీరు అవకాశం కలిగి పశు పక్షాధులకు ఈ ప్రాంతములో అభివృద్ధి చెందాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న 32మంది రైతులకు పట్టాలు ఇచ్చామని ఇంకా గుర్తించబడ్డ 62మంది రైతులు ఇంకా మిగిలారని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వారికి కూడ పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, కె.మాణిక్యం, రవిప్రకాష్ రెడ్డి, మాధవ్ రెడ్డి, నరేష్, దేవర్ల నరసింహ, మహేశ్వర్ రెడ్డి, ధర్మా నాయక్, ఎర్ర సాయి ప్రసాద్, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, జోహేబ్ హుస్సేన్, కొండన్న, తిరుమలయ్య, కృష్ణా నాయక్, టేక్యా నాయక్, నారాయణ నాయక్, చత్రూ నాయక్ తదితరులు ఉన్నారు.

## రాహుల్‌గాంధీ వాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు

**ఖిల్లా గణపురం ఆగస్టు 31,ప్రభాతవార్త;** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పై కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేశారని మండల కేంద్రంలో ఆదివారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిబాబు గౌడ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనతో పాటు రాస్తారోకో నిర్వహించారు. రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రపంచ స్థాయిలో భారత దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీ తల్లిగారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాహుల్ గాంధీ స్థాయికి తగదని వెంటనే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామ్ రెడ్డి, దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి శివశంకర్ ,ఆశన్న, దశరథ్, గోపాల్ రెడ్డి, రవీంద్ర చారి, బెస్త శ్రీనివాసులు, రామచంద్రయ్య ,కేశన్న, సామల రమేష్, గోపి, బెస్త గోపాల్ ,వెంకటేష్ ,శివ రాజు , హేమ్ల శేఖర్, గోపాల్ నాయక్ ,మన్యం వేణులు పాల్గొన్నారు.


బస్టాండ్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న బిజెపి నాయకులు

## చేనేత కార్మికుల సమస్యపై విచారణ

**నారాయణ పేట టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :**నారాయణపేట పట్టణం లోని గాంధీనగర్ చేనేత కార్మికుల ఇండ్ల రిజిస్ట్రేషన్లు, సొసైటీలో మెంబర్షిప్‌కు సంబంధించిన సమస్యపై సెప్టెంబర్ 2న సంబంధిత శాఖ అధికారిచే విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. టియుసిఐ కార్మిక సంఘం జిల్లా నాయకులు కెంచి నారాయణ అన్నారు. ఆదివారం గాంధీనగర్ చేనేత కార్మికుల సమావేశమై మాట్లాడుతూ నారాయణపేట పట్టణంలోని గాంధీనగర్ చేనేత కార్మికుల సమస్య ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందన్నారు. గతంలో విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2న చేనేత జోలి శాఖ అధికారి ఏడి కాలనీ సందర్శించి విచారణ జరిపి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తారన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న సమస్యకు త్వరలో పరిష్కారం దక్కనుందన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ కార్మిక సంఘం నాయకులతోపాటు, చేనేత కార్మికులు తదితరులు ఉన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**నారాయణపేట టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని డా. మదన్‌మోహన్ రెడ్డి యువకులకు పిలుపునిచ్చారు. ఆదివారం వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పేరపళ్ళ గ్రామ యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ నగర సంఘ చాలక్ రక్తదానం చేసి ప్రాణదాతలుగా ముందుకు రావాలన్నారు. రక్తదానంపై ఉన్న అపోహలనుమూఢనమ్మకాలను నమ్మకుండా రక్తదానం చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల పై అవగాహన కల్పించారు.రక్తదానాన్ని ప్రోత్సహిస్తున్న పేరపళ్ళ గ్రామ యువ మండలి సభ్యులను అభినందించారు. అంతకుముందు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శివరాజ్, శ్రీనివాస్, కుంటి వెంకటప్ప, వర్కూర్ వెంకట్ రెడ్డి, రాజు, బసప్పలు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న యువకులు

## నేటి నుండి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ

**ఇటిక్యాల ఆగస్టు 31, ప్రభాతవార్త;** మండల పరిధిలోని 29 రేషన్ షాపులలో సెప్టెంబర్ 1వ తేదీ సోమవారం నుండి తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఇప్పటికే వారం రోజుల నుండి రేషన్ షాపులకు సన్నబియ్యం స్టాకు చేరుకుంది. పాత.కొత్త రేషన్ కార్డుదారుల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండగా ఉమ్మడి మండలంలోని 29 షాపులకు గాను 27 షాపులకు సన్న బియ్యం స్టాకు లారీల ద్వారా పంపిణీ చేయగా మరో రెండు అనగా ఉదండాపురం. బుడ్డారెడ్డి పల్లె గ్రామాల షాపులకు సన్నబియ్యం స్టాకు చేరుకోలేదు. సోమవారంలోగా రెండు షాపులకు బియ్యం స్టాకు ట్రాన్స్ పోర్ట్ ద్వారా పంపిణీ చేస్తామని మానవపాడు స్టాక్ పాయింట్ గోదాం ఇన్చార్జి సురేష్ తెలిపారు. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు జూన్, జూలై, ఆగస్టు 3 మాసాలు వర్షాకాలం కావడంతో ట్రాన్స్ పోర్ట్ వల్ల వర్షాలకు సన్న బియ్యం సరఫరాకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను ప్రభుత్వం నిర్ణయం మేరకు అధికారులు జూన్, జూలై, ఆగస్టు, 3 నెలలకు ఒకేసారి తెల్ల కార్డుదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా జూన్ నెల చివరి వరకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

## నూతన ఎస్.సి హాస్టల్ భవనాన్ని నిర్మించాలి

**బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ కమిటీ డిమాండ్**

**మక్తల్ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణ ప్రాంతంలో ఎస్సీ వసతి గృహాన్ని బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ కమిటీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీఅధ్యక్షులు కె.వి.నరసింహ హాస్టల్లో విద్యార్థులను స్థితిగతులను అడిగి తెలుసుకోవడంతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు సరైన ఆహారం మెనూ ప్రకారం అందించాలని అయన డిమాండ్ చేశారు. శిథిలావస్థలో వసతి గృహ స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు పరుశురాం మక్తల్ పట్టణం అధ్యక్షులు జి లక్ష్మన్,మక్తల్ మండలం అధ్యక్షులు జె .భీమేష్,మారుతీ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.


ఎస్సీ హాస్టల్ భవనాన్ని సందర్శిస్తున్న బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ కమిటి

## జైలును సందర్శించిన అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎన్.నాగేశ్వరీ


**నారాయణపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎన్ నాగేశ్వరీ ఆదివారం మహబూబ్‌నగర్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్‌ను కలిసి ఖైదీల పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఖైదీలతో సమావేశమై, వారికి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ ద్వారా న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఖైదీలకు భోజనం ఇతర సౌకర్యాలు సక్రమంగా లభిస్తున్నాయా అనే అంశాన్ని తెలుసుకున్నారు. అదే విధంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ పథకం గురించి వివరించి వారి సమస్యలు వినిపించారు. ఈ సందర్భనలో అప్పటికప్పుడే ఇద్దరు ఖైదీలను విడుదల చేయడం జరిగింది.


జైలును సందర్శించిన ఎన్.నాగేశ్వరీ

## వినాయక లడ్డు వితరణ

**రాకేష్ గౌడ్ ను సన్మానించిన గణేష్ మండపాల నిర్వాహకులు**

**అమరచింత ఆగస్టు 31, ప్రభాతవార్త:** అమరచింత మండలంతో పాటు మున్సిపల్ కేంద్రంలో కొలువుదీరిన గణేష్ మండపాలలో నిత్యం పూజలు అందుకుంటున్న విఘ్నేశ్వరులకు అమరచింత మండల కాంగ్రెస్ యువ నాయకులు రాకేష్ గౌడు ప్రతి వినాయకునికి 51 కేజీ ఇరవై ఒక్క కేజీ ఉన్న లడ్డును వినాయక మండపాల నిర్వహకులకు లడ్డు ప్రసాదం వితరణ చేశారు. కాంగ్రెస్ యువ నాయకుడు రాకేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి వినాయక మండపాలకు 50 కేజీలు నుండి 21 కేజీ వరకు ప్రతి వినాయకునికి లడ్డు ప్రసాదం అందజేయడం వినాయకుడు కల్పించిన గొప్ప అదృష్టంగా భావిస్తానని ఆయన అన్నారు. వినాయక నిమజ్జనం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆయన నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా వినాయకుల మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.


లడ్డు ప్రసాదం అందజేస్తున్న కాంగ్రెస్ యువ నాయకుడు రాకేష్

### ప్రాచీన శిల్పకళ వైభవానికి ప్రతీక..

## కౌకుంట్లలో శ్రీ లక్ష్మీ గోశాల నిర్మాణం

**దేవరకద్ర ఆగస్టు 31 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం కలదు. ఈ దేవాలయం చరిత్ర చూసుకుంటే పూర్వపు శ్రీకృష్ణదేవరాయలు సంస్థానంలో నిర్మించబడిన అతి పురాతనమైన దేవాలయం. చేన్ను అంటే అందం, చెన్నకేశవ స్వామి అంటే అందమైన కేశవ స్వామి అని అర్థం.తెలుగు నాటక ప్రసిద్ధమైన చెన్నకేశవ స్వామి ఆలయం 12వ శతాబ్దంలో బ్రహ్మనాయుడు పునరుద్ధరించారు. ఈ కేశవ స్వామిని కొలిచిన తర్వాత బ్రహ్మనాయుడు కి బాలచంద్రుడు పుట్టడంతో పలనాడు ప్రాంతంలో ఈనాటికి సంతాన చెన్నకేశవునిగా పిలుస్తారు, కొలుస్తారు. చేన్నోడు అనే భక్తుడు విష్ణుమూర్తికై తపస్సు చేయగా ఆ భక్తుని పేరు అందరూ తలుచుకునే లాగా భక్తుని పేరు ముందు పెట్టుకుని చెన్నకేశవునిగా అవతరించాడు.

**ప్రాచీన శిల్పకళ వైభవానికి ప్రతీక...**

నిర్మాణపరంగా ఈ కౌకుంట్ల ఆలయం ఎంతో విశిష్టమైనది. ఈ కోవెలలో పురాణ పుట్టలు దర్శనమిస్తాయి. ప్రాచీన శిల్పకళ వైభవం ఇక్కడ మనకు కనిపిస్తుంది. అద్భుతమైన కళాఖండాలకు ప్రతిరూపంగా ఈ ఆలయ స్తంభాలు నిలుస్తున్నాయి.

**ప్రతి శనివారం, సోమవారం, భజన కీర్తనలు**

కౌకుంట్లలో శివాలయం, చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రతి సోమవారం,శనివారం, చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు, కలిసి భజన సంకీర్తనలు పాడుతారు. ఈ భజన సంకీర్తనలు దాదాపు 40 సంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తుందని చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు తెలిపారు. భజన సంకీర్తనలు ఆలపించడం తో కౌకుంట్ల మండలం నామస్మరణలతో మార్మోగుతుంది.


శ్రీ లక్ష్మీ గోశాల నిర్మాణం

**ప్రత్యేక పూజలు**

కౌకుంట్ల మండల చెన్నకేశవ స్వామి ఆలయంలో నిత్యం నివేదనలు పంచామృతలతో అభిషేకాలు జరుగుతాయి. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో తొలి శనివారం ప్రారంభంతో గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి సేవతో భజన బృందంతో గ్రామ పూరవీధులలో దర్శనమిస్తూ బయలుదేరుతారు. ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి భక్తులకు దర్శనం ఇస్తారు. గోవిందా నామస్మరణలతో గరుడోత్సవం చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. పెరుగు, తేనె, చక్కెర, కొబ్బరినీళ్ళతో స్వామి వారిని అభిషేకిస్తారు. అదేవిధంగా ఈ ఆలయం దగ్గర ప్రతి సంవత్సరం మట్టి గణపతిని ప్రతిష్టిస్తారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా మట్టి గణపతిని పూజిస్తారు భజన సంకీర్తనలతో సాంప్రదాయ పద్ధతితో మట్టి గణపతిని నిర్వహిస్తారు. చెన్నకేశవ స్వామి గణేష్ ఉత్సవాల్లో భాగంగా 14 రోజులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మట్టి గణపతి నిమర్జనం వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. మట్టి గణపతితో వినాయక చవితి విశిష్టతను పెంచేలా కౌకుంట్ల మండల ప్రజలందరూ సమిష్టిగా కృషి చేస్తారు. ఆ నిమజ్జనం రోజు కౌకుంట్ల మండలంలో అధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. భజన మండలితో, భక్తి కీర్తనలు, నృత్యాలతో, పిల్లల ఆటలతో, మహిళల బొడ్డెమ్మలతో, సాంప్రదాయకంగా వేషాధారణలతో, మట్టి గణపతి నిమర్జనం చేస్తారు.

**కౌకుంట్లలో శ్రీ లక్ష్మీ గోశాల నిర్మాణం..**

చెన్నకేశవ స్వామి దేవాలయం పక్కనే శ్రీ లక్ష్మీ ౖ గోశాల ఉన్నది. ఈ గోషాల ఎలా వెలిసింది అంటే దీనికి ఒక చరిత్ర ఉంది. గ్రామంలో పురాతనమైన ఆలయాలు ఉన్నాయి. అందులో ఒకటి శ్రీశ్రీ చెన్నకేశవస్వామి, మరొకటి శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలు ఉన్నాయి. ఈ రెండింటిని కలిపి నాలుగు గోమాతలను ఊరిలో స్వామివారి పేరు మీద వదిలారు. ఇట్టి గోమాతలు ఇల్లు ఇల్లు తిరిగి ఇంటికి వచ్చిన గోమాతకు ఏదో రకమైన తిండి పదార్థం పెట్టి గోమాత ఆశీర్వాదం తీసుకునేవారు. అంతలోనే ఒక సంఘటన జరిగింది. ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు గోమాత కాలుకు గాయపరిచినారు. అట్టి గోమాత సాయంత్రం 6 సమయంలో ఊరు బయట పడుకొని కాలు నొప్పితో బాధపడుతుంటే, గ్రామస్తులు, యువకులు, చూసి సమాచారం తెలిపి, ఆ యొక్క గోమాతకు గోశాల ఉంటే బాగుంటుందని గ్రామస్తుల ఆలోచించి, గ్రామస్తుల పెద్దల సహకారంతో చెన్నకేశవ స్వామి ఆలయ పరిసరాలలో గోశాల నిర్మించడం జరిగింది. ఇట్టి గోశాల ఇప్పటివరకు దాతల సహకారంతో నడుస్తుంది. అదేవిధంగా ప్రతి ఒక్కరు గోమాత పేరు మీద నెలకు ..100 రూపాయలు దాతగా సహకరించి, ఆ గోమాత ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు మరియు చెన్నకేశవస్వామి ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ గోశాల నిర్మాణంతో ముఖ్య నాయకులు, మాజీ జడ్పీ చైర్పర్సన్,మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ, యువకులు, గ్రామస్తులు, మహిళలు, ప్రతి ఒక్కరు వచ్చి గోమాత ఆశీర్వాదం తీసుకుంటున్నారు.


శివాలయంలో భజన కీర్తనలు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

**ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించిన పార్టీ నాయకులు**

**ఇటిక్యాల ఆగస్టు 31, ప్రభాతవార్త;** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుండగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. నాయకులు మాజీ సర్పంచ్ మధు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు.ఆదివారం ఏఐసీసీకార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాలమేరకు మండలపార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎర్రవల్లి మండలంలోని షేక్ పల్లి, దువాసిపల్లి,ధర్మవరం, కారపాకుల, కొత్త గార్లపాడు,బీవీ పల్లి, కొండేరు, తదితర గ్రామాలలో వారు పర్యటించి ఇందిర మ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం చెల్లిస్తున్న బిల్లుల పై ఆరా తీశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలనలో అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ. రైతు భరోసా. మహిళలకు ఉచిత బస్సు. వరి రైతులకు 500 రూపాయల బోనస్ 2లక్షల రైతు రుణమాఫీ ఒంటి సంక్షేమ పథకాలు గ్రామాలలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం అందిస్తుండగా లబ్ధిదారులతో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అడిగి తెలుసుకుంటుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు మాకు అందుతున్నాయని పథకాలు రావడం పట్ల మేము సంతోషంగా ఉన్నామని లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు వివరిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. గత పది సంవత్సరాలలో బిఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా కాలయాపన చేసిందన్నారు. నర్సి రెడ్డి, పోతురాజు సోమనాద్రి, వెంకటేష్, బీచుపల్లి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలి

**ఎర్రవల్లి చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసిన బిజెపి నాయకులు**

**ఇటిక్యాల ఆగస్టు 31, ప్రభాతవార్త;** బీహార్ రాష్ట్రంలో పర్యటనలో ఉన్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు రామ చంద్రారెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరాములు, మండల పార్టీ అధ్యక్షులు జగదీశ్ రెడ్డి లు డిమాండ్ చేశారు. ఆదివారం బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి మాతృమూర్తి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎరవల్లి చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరాములు సమావేశంలో మాట్లాడుతూ... గతంలో టిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులనే ఇప్పుడు కూడా కాంగ్రె స్ ప్రభుత్వం కూడా చేస్తుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో గుణపాఠం చెప్పి ఇంటికి పంపనున్నారని ముందస్తుగా బిజెపినాయకులను అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడిచిపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జగదీశ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి కేకే రెడ్డి, కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సత్యం, లక్ష్మణ్ గౌడ్, కృష్ణంరాజు, మండల కార్యదర్శి నరేష్, పోలింగ్ బూత్ అధ్యక్షు లు నవీన్, వేణు చారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

## నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయానికి**

**కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి**

**అమరచింత ఆగస్టు31, ప్రభాతవార్త:**దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రతి బిజెపి కార్యకర్తలు ఇంటింటికి తీసుకెళ్లి ప్రజలకి వివరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం అమరచింత మండలంలోని కృష్ణం పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన బిజెపి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఆరు గ్యారెంటీలు ఇచ్చిన అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని బిజెపి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను బిజెపి కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆయన కార్యకర్తలను కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల బిజెపి అధ్యక్షురాలు మంగ లావణ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మల్లారెడ్డి, భరత సింహారెడ్డి, భీమసేన, ధర్మాపురం శ్రీను, హరీష్, భీమ్ రెడ్డి, శ్రీకాంత్, చుక్క నరేష్, కుమ్మరి రాజు, రంగారెడ్డి, మహేందర్, అంకే శ్రీను, మన్యపు రెడ్డి, క్యామ భరత్, ఆంజనేయులు, రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

## గణనాథుని పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**వెల్దండ, ఆగస్టు 31 ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మండల కేంద్రంలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిలి ఆనంద్ దంపతులు పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి విజిత రెడ్డి, మోహన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చలిచీమల జ్యోతి నిరంజన్, నాయకులు ప్రభాకర్, రాజు ,జంగలి నిరంజన్, వెంకటయ్య, మల్లయ్య, జోగయ్య, జంగిలి యాదగిరి, పిల్లి దేవేందర్, శ్రీను ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే

## ఆరు అడుగుల పాము పట్టివేత


పామును పట్టుకున్న సదాశివయ్య


**జడ్చర్ల, ఆగస్టు 31 ప్రభాతవార్త:** జడ్చర్లకు సమీపంలో ఉన్న దేవుని గడ్డ తండాలో ఇటుక బట్టి నిర్వహించే మోత్య నాయక్ తెల్లవారుజామున 5 గంటల సమయంలో తమ కూలీలు నిద్రించే గుడిసెలో పెద్ద నాగుపాము ఉన్నట్టు గుర్తించారు. అనంతరం డా. బిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర సహాయాచార్యుడు డా. సదాశివయ్యకు సమాచారం అందించారు. సదాశివయ్య అక్కడికి చేరుకుని ఆ నాగుపామును పట్టుకున్నారు. ఈ పాము సుమారు 6 అడుగుల పొడవు ఉందని, సుమారుగా 12 నుండి 15 సంవత్సరాల వయసు వుండే అవకాశం ఉందని సదాశివయ్య తెలిపారు. ఇది ఆడ నాగుపాము అని ఇంత పెద్ద పాములు జనావాసాల్లోకి రావడం చాలా అరుదైనదని తెలిపారు. దీనిని అటవీప్రాంతంలో వదిలేయనున్నట్టు తెలిపారు. ప్రజలెవ్వరు పాములను చూసి భయభ్రాంతులకు గురికాకూడదని తమకు తెలియజేస్తే వాటిని సురక్షి తంగా అడవుల్లో వదిలేస్తామని తెలిపారు.

## ఆత్మీయ మిత్రుడికి ఆర్థిక సాయం


ఆర్థిక సహాయం చేస్తున్న స్నేహితులు

**మక్తల్ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలో గత వారం కింద అనారోగ్యంతో మరణించిన మిత్రుడు మహాదేవ్ కుటుంబాన్ని ఆదివారం వారి పదవ తరగతి మిత్రులు కలిసి రూ. 32వేల ఆర్థిక సహాయం అందజేసి, ధైర్యం చెప్పి భవిషత్తులో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రసముద్రం రామలింగం జనార్ధన్‌గౌడ్ జగదీష్,గోవర్ధన్,తిమ్మప్ప దండురాము, రాజు, గోవింద్, చేన్నప్ప, వెంకటేశ్, నరసింహ అంజి, వెంకటప్ప, నరసింహ, నరసింహారెడ్డి ,రామలింగం స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడు కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు


ఫిక్స్ డిపాజిట్ బాండ్స్‌ను అందిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కల్వకురినత మండలం తాండ్ర గ్రామానికి చెందిన లష్కర్ శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నాడు. అతనితో కలిసి ఎస్సెస్సీ చదివిన తోటి మిత్రులు ఆదివారం మృతుడు లష్కర్ కుటుంబాన్ని పరామర్శించి మృతుడు శ్రీను భార్యకు ఆర్థిక సహాయం అందించారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉండటంతో వారి పేరిట రూ.60వేలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్స్‌ను అందించారు. భవిష్యత్తుల చిన్నారుల విద్యాభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయ
# గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం

**గద్వాల టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పోలీస్ అధికారులకు, ప్రజలకు, పోలీస్ సిబ్బందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను సామరస్యంగా, అందరూ కలసి శాంతియుతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో శ్రేయస్సు, సౌభ్రాతృత్వం నెలకొనేలా భక్తి, సేవా కార్యక్రమాలు కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై. మొగిలయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల సి.ఐ. శ్రీను, శాంతినగర్ సీఐ టాటా బాబు, ఆర్ ఐ వెంకటేష్, ఎస్సై లు, ఆర్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


వినాయక మండపం దగ్గర అన్నప్రసన్నం చేస్తున్న ఎస్పీ శ్రీనివాస రావు


## గణేష్ మంటపాల నిర్వాహకులు
# భద్రతాపరమైన సూచనలు పాటించాలి

**దామరగిద్ద, ఆగస్టు 31 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు దామరగిద్ద మండల కేంద్రంలో, బాపన్ పల్లిలో ఎస్సై రాజు గణేష్ విగ్రహాల దగ్గర పాయింట్ బుక్స్ తనిఖీ నిర్వహించి మండపాల నిర్వహకులకు, వాలంటీర్లకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ... గణేష్ మండపాల వద్ద ఏలాంటి దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మండపాల వద్ద వాలంటీర్లు తప్పకుండా ఉండాలని పోలీసులు తనిఖీకి వచ్చినప్పుడు సహకరించాలని, మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ కలిగి ఉండాలని, నాణ్యమైన విద్యుత్ వైర్లు ఉపయోగించాలని, భక్తులు గణేష్ విగ్రహం దగ్గరకు వచ్చినప్పుడు వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎవరైనా కొత్త వ్యక్తులు అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని అధికారులు తెలిపారు.


గణేష్ విగ్రహాల దగ్గర పాయింట్ బుక్స్ తనిఖీ నిర్వహిస్తున్న ఎస్సై రాజు

# తపోవన్ పాఠశాలలో గణపతి నిమజ్జనం
### వేలం పాటలో గణపతి లడ్డు రూ.7,116లు

**దేవరకద్ర, ఆగస్టు 31 ప్రభాతవార్త:** దేవరకద్ర పరిధిలోని డోకూర్ ఉన్నత పాఠశాలలో మట్టి గణపతికి ఐదు రోజులు ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది పాఠశాలలో వినాయక చవితి పర్వదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా వేడుకలను తపోవన్ పాఠశాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వినాయక మండపాన్ని రకరకాల పూలతో పరవంగా సుందరంగా, ముస్తాబు చేశారు. మట్టి గణపయ్యకు ఐదు రోజులు ఘనంగా పూజలు నిర్వహించి, ఆదివారం సాయంత్రం నిమజ్జనం చేశారు. ఇందులో వినాయకుడి చేతిలో ఉంచిన లడ్డును పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ గా పనిచేసే మచేందర్ రెడ్డి 7,116 రూపాయలకు దక్కించుకున్నారు. అదేవిధంగా గణపతి పాదాల వద్ద ఉంచిన లడ్డును ఫలహారాలను, ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ, తరగతి విద్యార్థులు అందరూ కలిసి 12,116 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వర్కుట్టి నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రయ్య, నరసింహులు, రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాషా, తిరుపతయ్య, కురుమూర్తి నాగరాజు, అనురాధ, ఉమా, పావని, సబిహా, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, గౌతమి, కవిత, లత, పాల్గొన్నారు.


వేలం పాటలో గణపతి లడ్డు రూ. 7,116లకు దక్కించుకున్న వ్యక్తి

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో
# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**వెల్దండ, ఆగస్టు 31 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారిపై రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి మాట్లాడుతూ ప్రధాని మోడీ మాతృమూర్తిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి బోడ నరసింహ, సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాసచారి, జంగయ్య యాదవ్, జూలూరి బాలస్వామి, గుద్దటి రామస్వామి, చక్రవర్తి గౌడ్, మట్ట పరమేష్ గౌడ్, కంఠ శివప్రసాద్, సుబ్బయ్య గౌడ్, సురేష్ రెడ్డి, పరమేష్, అనిల్, శ్రీశైలం, సైదులు, ఈశ్వర్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.


రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బీజేపీ నాయకులు

## గణేష్ మండప నిర్వహకులు
# భద్రత పరమైన సూచనలు పాటించాలి

**మక్తల్ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** మక్తల్ మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు విగ్రహాల వద్ద పాయింట్ బుక్స్‌ను తనిఖీ చేశారు. మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, లైటింగ్, అగ్నిమాపక పరికరాలు, క్రమబద్ధమైన క్యూలైన్ సౌకర్యాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ గణేష్ మండప నిర్వాహకులు మంటపం వద్ద తప్పనిసరిగా ఉండాలని, పాయింట్ బుక్‌లో ప్రతి రోజు విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు నమోదు చేయాలని, పోలీసులు తనిఖీకి వచ్చినప్పుడు సహకరించాలని, ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని, కరెంట్ వైర్లతో జాగ్రత్తగా ఉండాలని, భక్తులు దర్శనానికి వచ్చే సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, డీజేలు వాడరాదని, రాత్రి 10 తర్వాత సౌండ్ బాక్స్‌లు బంద్ చేయాలని, గణేష్ ఉత్సవాలను, శాంతియుతంగా నిర్వహించుకోవాలని, అత్యవసర సమయంలో డయల్ 100కి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ గారు తెలిపారు.


గణేష్ మంటపాల వద్ద పాయింట్ బుక్స్‌ను తనిఖీ చేస్తున్న దృశ్యం

## కొత్తకుంటపల్లి, ఆవుసలికుంట గ్రామాల
# బీటి రోడ్డుకు మోక్షమెప్పుడో

**కొత్తకుంటపల్లిలో అధ్వానంగా రోడ్లు...**
**ఇబ్బంది పడుతున్న ప్రజలు..**
**డ్రైనేజీలు లేక రోడ్ల పైన పారుతున్న మురుగునీళ్ళు..**
**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు, నాయకులు..**
**బిటి రోడ్డు పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన...**

**లింగాల, ఆగస్టు 31 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత రోడ్లు బాగు చేసి రవాణా సౌకర్యం మెరుగుపరచాలనే ఆలోచన క్షేత్రస్థాయిలో నెరవేరడం లేదు. మండలంలోని వివిధ గ్రామాలలో రోడ్లు అధ్వానంగా ఉండడంతో రవాణా సౌకర్యం లేక నరకంగా మారింది. కొన్ని గ్రామ పంచాయతీల్లో బీటీ రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి చాలామంది విద్యార్థులు చదువుకోడానికి లింగాల మండల కేంద్రానికి, తెలకపల్లి, అచ్చంపేట ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్తుతున్నారు. ప్రైవేటు పాఠశాల, ఆర్టీసీ యజమాన్యం గ్రామీణ రోడ్లు సక్రమంగా లేవని గ్రామాలలోకి బస్సులను పంపలేమని తెగేసి చెప్తున్నారు. ముఖ్యంగా మండలంలోని కొత్తకుంటపల్లి గ్రామంలో రోడ్డు మరి అధ్వానంగా తయారైంది. వర్షం వస్తే చాలు ఒక చెరువు లాగా తలపిస్తుంది. గ్రామంలోని నాయకులు పట్టించుకునే వారే కరువయ్యారు. గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పెద్ద గుంతలుగా మారి స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు రాలేని పరిస్థితి. కొత్తకుంటపల్లి, ఆవుసలికుంట గ్రామాల మధ్య బిటి రోడ్డు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు అయిందని ఆగిపోయిన పనులను నాయకులు అధికారులు స్పందించి రోడ్లను బాగు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం వల్ల ఆగిన పనులు....**
**పంచాయతీ రాజ్ ఏఈ , శ్రీనివాసులు లింగాల**
కొత్తగుంటపల్లి ఆవుసలికుంట గ్రామాల మధ్య 4 కి.మీ.లకు బీటీ రోడ్డు మంజూరైందని, ఇంతకుముందు కాంట్రాక్టర్లు ముందుకు రాక పనులు ఆగిపోయాయి. మళ్ళి రెన్యువల్ గా బిటి రోడ్డు పనులకు రూ.1 కోటి 25 లక్షలు మంజూరు కాగా, 300 మీటర్లు సిసి రోడ్డు, 200మీటర్లు సైడ్ డ్రైనేజీ పనులకు రెన్యూవల్ చేస్తాం. ఇంతకుముందు బిటి రోడ్డు పనులు కాంట్రాక్టరు ముందుకు రాకపోవడం వల్ల పనులు ఆగిపోయాయి రెండు మూడు రోజుల్లో టెండర్లు ఉన్నవి. పనులు చేయడానికి ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ తో మాట్లాడి బిటి రోడ్డు పనులు ప్రారంభిస్తాం.


కొత్తకుంటపల్లిలో అధ్వానంగా, గుంతలమయైన రోడ్డు



**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం...**
ఈ బిటి రోడ్డు కొత్తకుంటపల్లి ఆవుసలికుంట గ్రామాల మధ్య బిటి రోడ్డు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైంది. వర్షాల కు ఈ రోడ్డు గుంతలుగా మారింది. కొత్తకుంటపల్లి నుంచి ఆవుసలికుంట గ్రామాల మీదుగా వెళ్లాలంటే బురదమయం కంకర తేలడంతో పాటు శేషాయికుంట సమీపంలో పెద్ద గుంతలుగా తయారైంది. కొత్తకుంటపల్లిలో డ్రైనేజీలు లేక రోడ్లపైనే నీరు పారుతుంది. నాయకులు అధికారులు స్పందించి బీటి రోడ్లు, డ్రైనేజీలు పనులు చేపట్టాలి.
*సొడమోని పర్వతాలు, మాజీ సర్పంచ్, కొత్తకుంటపల్లి*

# రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బిజెపి తీవ్ర నిరసన
### తల్లి విలువ తెలియని కాంగ్రెస్.. బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ

**నారాయణపేట టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** బీహార్ పర్యటనలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిర సిస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం బిజెపి కార్యకర్తలు భగ్గుమన్నారు. ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి నాయకులు కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర సీనియర్‌నేత నాగురావు నామాజీ మాట్లాడుతూ నాటి నుంచి నేటివరకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు తల్లి కానీ దేశం పట్ల ఎలాంటి అభిమానం లేదన్నారు. అసలు రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తల్లిని రాహుల్ గాంధీ దూషించడం పట్ల మండిపడ్డారు. ప్రధానిని తల్లి కడుపున ఎలా పుట్టావని దూషించడం ఆతల్లి విలువ తెలియని వారే అలా మాట్లాడుతానని అన్నారు. తల్లిదండ్రులకు, దేశానికి విలువ ఇవ్వని ఈ నాయకుల నుంచి ఇంత కంటే ఏమి ఆశిస్తామని అన్నారు. కానీ తల్లి దండ్రులు, దేశాన్ని గౌరవించని వారు కాలగర్భంలో కలిసి పోయారని అన్నారు. రాహుల్ గాంధీ నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలని హితవు పలికారు. లేకపోతే దేశ ప్రజలు తగిన శాస్తి చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, రాష్ట్ర నాయకుడు కేంచే శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పి. వినోద్ కుమార్, మండల బిజెపి అద్యక్షులు జ్యోతి, నాయకులు కృష్ణ, సత్య రఘుపాల్, రమేష్, లప్ప అశోక్, వై. నారాయణరెడ్డి, గోపాల్ యాదవ్, నక్క నారాయణ తదితరులు పాల్గొన్నారు.


నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న బిజెపి నాయకులు

# ప్రతి మాతృమూర్తికి రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలి

**కల్వకుర్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహూల్ గాంధీ భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, ఇదేనా నీకు కాంగ్రెస్ పార్టీ నేర్పిన సంస్కృతి, ఇదేనా మీ సంప్రదాయం!? భారత దేశంలోనే ఉన్నావా!? ఉంటే దిగజారుడు రాజకీయాలు చేయటం ఏమిటీని ప్రశ్నించారు. నేరుగా మోదీని ఎదుర్కోలేక భారత ప్రధాని నరేంద్ర మోదీ మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ వెంటనే భారత దేశంలోని ప్రతి మాతృమూర్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, పాలకూర్ల రవి గౌడ్, చందు ముదిరాజ్, పానుగంటి శివ కుమార్, తగుల వెంకటేష్ యాదవ్, కిరణ్ కుమార్ యాదవ్, వాకిటి శ్రీకాంత్, లక్ష్మి నరసింహ తదితరులు పాల్గొన్నారు


రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం

# గణేష్ మండప నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

**నారాయణ పేట ఆగస్టు 31 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కుర్వగేరి శాతవాహన కాలనీ పళ్ళ ఏరియాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు పోలీసు అధికారులకు చిరు సన్మానం చేశారు. డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ మండపాల వద్ద ఎల్లప్పుడూ ఆర్గనైజర్స్ ఉండేలా చూడాలని పోలీస్ అధికారులు పాయింట్ బుక్స్ తనిఖీ చేసినప్పుడు సహకరించాలని అనే దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాయంత్రం వేళలు సక్రమంగా నిర్వహించాలని, మహిళల పట్ల గౌరవంతో వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా గణేష్ శోభాయాత్రల సమయంలో డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. రాత్రి 10 గం.ల తర్వాత సౌండ్ బాక్స్ ఆపాలని చుట్టుపక్కల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని మండప నిర్వాహకులను ఆదేశించారు. గణేష్ ఉత్సవాలను ప్రజలంతా సంతోషంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ నల్లపు లింగయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీతో పాటు సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ కుర్వ సుధాకర్, మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


పోలీసు అధికారులను సన్మానించిన మండప నిర్వాహకులు

# కూలిన గూడు.. నిరాశ్రయులైన అక్క, తమ్ముడు
### ప్రభుత్వం ఆదుకోవాలంటూ వేడుకోలు

**చిన్న చింత కుంట, ఆగస్టు 31 ప్రభాతవార్త :** ఉన్నా కొద్దిపాటి నీడనిచ్చే పెంకుటిల్లు అకాల వర్షాలకు కూలిపోవడంతో నిరాశ్రయులైన కండ్లు కనిపించని అక్క రోగాల బారిన పడిన తమ్ముడు వారి దీన గాధ పలువురిని కంటతడి పెట్టిస్తుంది. చిన్నచింతకుంట మండలం చిన్న వడ్డేమాన్ గ్రామానికి చెందిన మహ్మద్ నబీ పెంకుటిల్లు ఇటీవల కురిసిన ముసురు వర్షానికి కూలిపోవడంతో ఇంట్లో ఉన్న వంట సామాగ్రి ధ్వంసమై బియ్యం తడిసిపోవడంతో గూడు లేక కూలిన ఇంట్లోనే నివాసం ఉంటూ దీనంగా జీవిస్తున్నారు. నిత్యావసర సరుకులు లేక పస్తులు ఉంటూ పక్కింటి వాళ్ల పెట్టిన భోజనంతో కడుపు నింపుకుంటూ దాతల సహకారం కొరకు ఎదురుచూస్తున్నారు. రెవెన్యూ అధికారులు వర్షాలకు కూలిన తమ ఇంటిని పరిశీలించారని కూలీన ఇంటికి ఎటువంటి సహాయం అందలేదని బాధితుడు నబీ ఆవేదనతో తెలిపారు. కండ్లు కనిపించని అక్క బాధలు చూడలేక తన ఆరోగ్యం పాడవుతున్న గూడు ఉంటే దానిలో నివాసం ఉంటూ జీవించే వాళ్ళమని ఎంతో ఆవేదనతో బాధను చెప్పుకుంటున్నాడు. పెంకుటిల్లు పైకప్పుకు ప్రభుత్వం, అధికారులు మా దీనస్థితిని చూసి సహాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.


కూలిన ఇంటిలో నివాసం ఉంటున్న బాధితులు


కూలిన పెంకుటిల్లులో బాధితులు


షార్ట్ ఫిలిం ప్రారంభంలో పాల్గొన్న నటీనటులు, నాయకులు

# ఖిమావోడి పెళ్లిఖి షార్ట్ ఫిలిం ప్రారంభం

**జడ్చర్ల, ఆగస్టు 31 ప్రభాతవార్త:** జడ్చర్ల మండల కేంద్రంలోని అల్వాన్‌పల్లి శివాలయంలో ఎస్ఆర్ఎఫ్ క్రియేషన్స్ బ్యానర్ పై, నిర్మాత షరీఫ్ నిర్మిస్తున్న, మావోడి పెళ్లి షార్ట్ ఫిలిం, జహీర్ డైరెక్షన్లో షూటింగ్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ షార్ట్ ఫిలింలో, వెంకీ రొంపెల్లి, విజయలక్ష్మి హీరో హీరో యిన్లుగా నటిస్తున్నారు. డిఓపి, శంకర్ ఎమ్మెస్, మేకప్ మెన్, యనమల్ల రమేష్, సెకండ్ కెమెరామెన్, రవితేజ, గేయ రచయిత బూరుగుపల్లి కృష్ణ యాదవ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. షార్ట్ ఫిలిం షూటింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి, కృష్ణ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి కళాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన అభిలాషించారు. షార్ట్ ఫిలింల ద్వారా, మన సంస్కృతి సంప్రదాయాలను, మానవ విలువలను చాటి చెప్పాలని దర్శకనిర్మాత నటీనటులను కోరారు.

# శబ్ద కాలుష్యంపై కఠిన చర్యలు
### ఊట్కూర్ పోలీస్ హెచ్చరిక


ఊట్కూర్ ఎస్ఐ రమేష్

**ఊట్కూర్, ఆగస్ట్ 31 ప్రభాతవార్త :** వినాయక చవితి, ఇతర పండుగల సందర్భంగా డీజేలు వినియోగించేందుకు ఎటువంటి అనుమతులు లేవని ఊట్కూర్ ఎస్ఐ రమేష్ స్పష్టం చేశారు. డీజేలు పెట్టినచో వాటిని సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శబ్ద కాలుష్యం నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేస్తామని పోలీసు అధికారులు తెలిపారు.

## చిన్నారి వైద్యానికి
# మిత్ర ఫౌండేషన్ ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు31 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్‌నగర్‌కి చెందిన నవ్య బ్రెయిన్ సంబంధిత సమస్యతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు ఆదివారం విద్యార్థిని పరామర్శించి విద్యార్థి వైద్య సేవలకు ఫౌండేషన్ తరుపున రూ. 5వేల ఆర్థికసహాయాన్ని ఫౌండర్ చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు రసూల్‌ఖాన్, శ్రీకాంత్‌నేత, రవుఫ్, జిలాని, సలీమ్‌ఖాన్, మహేష్, అరవింద్, కార్తీక్, అలీం పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరిక

**వెల్దండ, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాచూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండ శ్రీశైలం ఆదివారం బిజెపి నాయకులు సురేష రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి పార్టీ బలోపేతం కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని శ్రీశైలం అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగయ్యయాదవ్, జూలూరిబాలస్వామి, పరమేష్, చక్రవర్తిగౌడ్, గుద్దటి రామస్వామి, శ్రీనివాస్‌చారి, రవితో పాటు తదితరులు ఉన్నారు.



## భక్తి శ్రద్ధలతో గణేష్ నిమ్మజ్జన వేడుకలు...

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని మండపం వద్ద నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఆదివారం హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ హాజరై విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. విఘ్నేశ్వరుడిని ప్రతిష్ఠించిన రోజు నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి భావంతో రాత్రి వేళల్లో కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సాయంత్రం నిమజ్జన వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్, అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాస్, మరియు నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎస్పీ

## నిమజ్జనానికి తరలిన గణనాథుడు

**చిన్న చింతకుంట, ఆగస్టు 31 ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదివారం మండల కేంద్రంలోని నాలుగవ వార్డులో ప్రతిష్ఠించిన గణనాథుని నిమజ్జనానికి తరలి వెళ్లారు. అందంగా అలంకరించిన ట్రాక్టర్‌పై గణనాథుని ఉంచి చిన్నారుల కోలాటాలు, భజన కీర్తన నడుమ శోభ యాత్ర పురవీధుల గుండా కొనసాగింది. అనంతరం కొత్తపల్లి వద్ద కృష్ణ జలాల్లో నిమజ్జనం చేశారు. మండల కేంద్రం లో ఆరవ వార్డులో, పదవ వార్డులో ప్రతిష్ఠించిన గణనాథుని మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానం చేశారు.



నిమజ్జన శోభాయాత్రలో చిన్నారుల కోలాటాలు

## పడమటి ఆంజనేయ స్వామి గర్భగుడి పునర్నిర్మాణానికి విరాళాలు

**ఊట్కూర్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండలపరిధిలోని బిజ్వార్ గ్రామం శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయ స్వామి గర్భగుడి పునర్నిర్మాణానికి దాతలు విరాళాలు అందించారు. గ్రామ రైతులు గుమ్మాళ్ల నాగిరెడ్డి రూ.1,11,111, ఉప్పు మారుతి రూ.51,111, మీదిగేరి గణేష్ రూ.50,000, మరికల్ కుర్వ శ్రీనివాస్ రూ.51,000 విరాళాలను ఆలయ అధ్యక్షులు దోర్ల కృష్ణయ్య, సుధాకర్ రెడ్డిలకు అందజేశారు. ఆలయ నిర్మాణం రాజకీయాలకు అతీతమని, అందరు ఐక్యంగా సహకరించాలని వారు పిలుపునిచ్చారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సభ్యులు రాజప్ప, నాగరాజు చారి, గోవింద్ రెడ్డి, వెంకప్ప గౌడ్, రామచంద్ర, పత్తి ఆంజనేయులు, వెంకటప్ప, అశోక్, రామలింగం గౌడ్, హనుమంతు, గుమ్మాళ్ల గోపాల్ రెడ్డి, తులసీదాస్, రాజాగౌడ్‌దితరులు పాల్గొన్నారు.



పడమటి ఆంజనేయ స్వామి గర్భగుడి పునర్నిర్మాణానికి విరాళాలు అందజేస్తున్న దృశ్యం

## గణేష్ ఉత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహణ

**పెబ్బేరు,ఆగస్టు31 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డులో సుభాష్ యోజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవంలో భాగంగా ఎనిమిదవ వార్డు మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 16 మంది మహిళలు పాల్గొన్నారు. వారిలో మంచిగా వేసిన ముగ్గులను నలుగురిని ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. మిగతా వారికి కన్సోలేషన్ బహుమతి అందించారు. విగ్రహ దాతగా బాలరాజు, సౌండ్ సిస్టం దాతగా బీజేపీ నాయకులు రంగస్వామి గౌడ్, పట్టణానికి చెందిన పూజారి ఆంజనేయులు తండ్రి పూజారి బుచ్చన్న జ్ఞాపకార్థం ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మేకల రాములు, శివ సాయి, మాజీ కౌన్సిలర్ ఎల్లారెడ్డి, మాజీ కో ఆప్షన్ ఎండి, ముస్తాక్, రంగస్వామి గౌడ్,ఎండి, ఖాజా, పి.వెంకటేష్, ఎం.లక్ష్మీకాంత్, ఎన్.రాజగోట్ ,రంగం నర్సిహ్మ, గోపాల్, శ్రీను, వై.చింతలయ్య, వై..బుచ్చి, దేవేందర్, వెంకటేష్, ఓంకార్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

## పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి : దేవరకద్ర ఎస్సై బి. నాగన్న

**దేవరకద్ర, ఆగస్టు 31 ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాల, మిలాద్ ఉన్ నబీ, వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని దేవరకద్ర ఎస్సై బి. నాగన్న సూచించారు. ఆదివారం కొత్తకోట మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో వివిధ మండపాల నిర్వాహకులు, యువకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో దేవరకద్ర ఎస్సై నాగన్న శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో, సురక్షిత వాతావరణంలో పండగ జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ రూల్స్, మూఢనమ్మకాలు, సైబర్ నేరాలపై యువకులకు, గ్రామ ప్రజలకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వహకులు, గ్రామ ప్రజలు, యువకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



శాంతి కమిటి సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

# వినాయక నిమజ్జనానికి పటిష్ఠ బందోబస్తు : జిల్లా ఎస్‌పి జానకీ

**మహబూబ్‌నగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** జిల్లాలో వినాయక చవితి సందర్భంగా నేడు దాదాపు 500 వరకు గణపతి విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంలో జిల్లా పోలీసు అధికారి శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ గారు టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని పోలీసు అధికారి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.శాంతి భద్రతపై ప్రత్యేక దృష్టిఎస్పీ గారు మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా ప్రతి విభాగం అధిక అప్రమత్తతతో పనిచేయాలని సూచించారు.ప్రతి నిమజ్జన ఘాట్ వద్ద పోలీస్ పికెట్‌లు ఏర్పాటు చేయాలి.గణపతి నిమజ్జనానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్ అమలు చేయాలని తెలిపారు.రాత్రి వేళల్లో కూడా పర్యవేక్షణ కోసం స్పాట్‌లైట్లు, శక్తివంతమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మహిళల భద్రతపై ప్రత్యేక ఆదేశాలుమహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో నిమజ్జన కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉండటంతో మహిళా పోలీసులను ప్రత్యేకంగా నియమించాలి అని ఎస్పీ గారు స్పష్టం చేశారు. మహిళలపై ఎటువంటి అసభ్యకర ప్రవర్తన చోటు చేసుకున్నా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.సీసీ కెమెరాలు - డ్రోన్లతో పర్యవేక్షప్రధాన నిమజ్జన ఘాట్ల వద్ద డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని సూచించారు. పోలీస్ కంట్రోల్ రూమ్‌లో ప్రత్యేక మానిటరింగ్ ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాల పరిస్థితిని నిరంతరం పరిశీలించాలని ఆదేశించారు.మద్యం సేవించి హంగామా చేసే వారిపై చర్యలుఉత్సవాల పేరుతో మద్యం సేవించి హంగామా చేసే వారిని ఏ విధంగానూ వదిలిపెట్టబోమని ఎస్పీ గారు స్పష్టం చేశారు. అటువంటి వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఎలక్ట్రికల్ వైర్ల భద్రతపై సూచనలుపెద్ద గణపతి విగ్రహాలను తరలించే సమయంలో రోడ్లపై ఉన్న ఎలక్ట్రికల్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దగ్గర జాగ్రత్తగా ఉండాలి.ఎక్కడైనా తక్కువ ఎత్తులో లూస్ వైర్లు ఉంటే ముందుగానే ఎలక్ట్రిసిటీ శాఖతో సంప్రదించి వాటిని పైకి లేపే చర్యలు తీసుకోవాలి.విగ్రహాల ఊరేగింపు ముందు ఎలక్ట్రిసిటీ అధికారులతో సమన్వయం చేసుకొని ర్యాలీ మార్గాన్ని పరిశీలించి ప్రమాదకరమైన వైర్లు తొలగించాలి.ఎలక్ట్రిసిటీ లైన్ తాకకుండా ఉండేందుకు వుడ్ స్టిక్స్ /ఇన్సులేటెడ్ స్టిక్స్‌తో వైర్లు పైకి లేపే సిబ్బంది వెంట ఉండాలి.నిమజ్జన సమయంలో లేదా ఊరేగింపు సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేసే ఏర్పాట్లు అవసరమైన చోట చేసుకోవాలి.వర్షాకాలం కారణంగా ఎక్కడైనా తడిసిన వైర్లు, కరెంట్ లీకేజీలు ఉన్నాయా అని ముందుగానే చెక్ చేయాలి.ఎలక్ట్రికల్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు అగ్నిమాపక శాఖ సిబ్బంది నిమజ్జన ఘాట్ వద్ద డ్యూటీ చేయాలని ఆదేశాలు ఇవ్వాలి.విగ్రహాలు తరలించే వాహనాలు ఎత్తైనవి కావడంతో హైటెన్షన్ లైన్ల దగ్గర ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.మున్సిపల్, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయంనిమజ్జన ఘాట్ల వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా మున్సిపల్ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ముందుగానే చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే గణపతి మండపాల నిర్వాహకులు, స్వచ్ఛంద సేవా సంస్థలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమం నిర్వాహణ జరపాలని తెలిపారు.ప్రజలకు విజ్ఞప్తిజిల్లా ప్రజలందరూ నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకొని, పోలీసులకు సహకరించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. "ఉత్సవాలు ఆనందంగా జరుపుకోవడమే కాకుండా సామాజిక బాధ్యతతో కూడినవి కావాలి. ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు సహకరిస్తే జిల్లాలో నిమజ్జనాలు విజయవంతంగా పూర్తవుతాయి" అని అన్నారు.పటిష్టమైన ఏర్పాట్లుఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పోలీసులు, హోం గార్డులు, స్పెషల్ పార్టీలు విధుల్లోకి దింపబడ్డారు. ట్రాఫిక్ పోలీసులు కూడా ప్రత్యేక చర్యలు చేపట్టి వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డైవర్షన్లు అమలు చేస్తున్నారు.

## రైతులందరికీ యూరియా అందేలాచర్యలు చేపట్టాలి

**ముందస్తు ప్రణాళిక ఉంటే యూరియా కొరత వచ్చేది కాదు ప్రభుత్వం ముందుగానే వఫర్ స్టాక్‌ను ఎందుకు సేకరించలేదు .. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన.. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**

**మక్తల్ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలో తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరు సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాడు. మేము అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు యూరియా సమస్య రాకుండా రైతులను కాపాడుకున్నామని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. యూరియా కొరతకు ముఖ్య కారణం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోలేక పోవడమని, ఇప్పటికీ పెద్దకారు రైతులకు లేని సమస్య చిన్న రైతులకు మాత్రమే యూరియా కొరత ఎందుకు ఉందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులకు రకావలసిన యూరియాని ఒకే దఫాలో ఎకరాకు కావలసినంతగా ఇస్తే ఆ రైతు రాడని వచ్చిన వారికి ఎకరాకు ఒక సంచి ఇచ్చి రెండ దఫాలుగా యూరియా కోసం మళ్ళీ వచ్చి కాపాలా కాసే విధంగా యూరియా సరఫరా చేసే విధానాన్ని మార్చుకోవాలని తెలియజేశారు. యూరియా కొరతకు కారణం తెలుసుకొని సరఫరా అనుసరించే విధానాన్ని ప్రతిపక్షం లోఉన్న మేము ప్రభుత్వాన్ని అన్నివేళలా ప్రశ్నిస్తామని మేము ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటామని తెలియజేశారు. అధికారంలో ఉన్నప్పుడునీళ్ళు కాలువల్లో తిరిగానని, రైతు కుటుంబంలో పుట్టి పెరిగానని ,రైతుల సాధక బాధలన్ని నాకు తెలుసు అని అన్నారు. రైతులకు కావలసినంత యూరియా తీసుకొచ్చిఎరువుల కొరత తీర్చాలని తెలియజేశారు. వ్యవసాయశాఖ బఫర్ స్టాక్ తెప్పించి ఇవ్వాలి కానీ అది చేయకుండా ప్రభుత్వం రైతులపై మొద్దు నిద్రపోతుందని అది ప్రభుత్వ వైఫల్యానికి కారణమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ మక్తల్ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు, మాజీ వార్డ్ కౌన్సిలర్లు మొగులప్ప, జగ్గలి రాములు, అన్వర్ హుస్సేన్, బిఆర్ఎస్ నాయకులు జుట్ల సాగర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

## శాంతియుతంగా వినాయక నిమజ్జనం పూర్తి చేయాలి

**గణేష్ నిమజ్జనం 6,10వ రోజు మాత్రమే నిర్వహించుకోవాలి**

**గణేష్ నిమజ్జనం శోభయాత్రలు సాయంత్రం 4 గంటలకు ప్రారంభించి రాత్రి 10 గంటలకు పూర్తిచేయాలి**

**భక్తులు వీక్షించే సమయంలో గణేష్ నిమజ్జనం శోభాయాత్రను నిర్వహించుకోవాలి**

**గణేష్ నిమజ్జన శోభాయాత్రలు ప్రశాంతంగా జరిగేలా పోలీసుల పటిష్ఠ బందోబస్తు : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో వినాయక చతుర్థి నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో గణపతికి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించుకుని ఆ గణనాథుని నిమజ్జనం గణేష్ ఉత్సవ సమితి వారు వేద పండితులను సంప్రదించి శుభ దినం రోజులైన 6వ రోజు 10వ రోజు మాత్రమే నిమజ్జనం, శోభాయాత్రలను సాంస్కృతిక కార్యక్రమాలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ వినాయక చవితి పండగ సందర్భంగా మన జిల్లాలో పట్టణాలలో, గ్రామాలలో అనేక గణేష్ మండపాలు ఏర్పాటుచేసుకున్నాం. వినాయక చవితి పర్వదినం నుండి భక్తి ప్రపత్తులతో ఆదర్శప్రాయంగా, శాంతియుతంగా వివిధ రూపాలలో వివిధ కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించుకున్నాం. వినాయక చవితి పర్వదినంలోని చివరి ఘట్టం నిమజ్జన కార్యక్రమం. కూడా సంస్కృతి సంప్రదాయాలను జాతీయ సమైఖ్యతను చాటి చెప్పే విధంగా ముగించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది కావున వినాయక ఉత్సవ సమితి సభ్యులు తీర్మానించిన రోజుల్లో మాత్రమే తప్పనిసరిగా నిమజ్జనం చేయాలి. మీ మీ వినాయకుల శోభాయాత్రరోజు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభించి భక్తితో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శిస్తూ భక్తులు వీక్షించే విధంగా క్రమశిక్షణతో రాజీవ్ చౌక్ చేరుకొని ప్రతి అడుగు భక్తి శ్రద్ధలతో వేస్తూ, ట్రాఫిక్ ఆంక్షలు పాటిస్తూ సాధారణ పౌరులకు, ప్రజలకు ఏ వర్గానికి అసౌకర్యం కలగకుండా, ఇబ్బందులు కలిగించకుండ. అతి ధ్వనులైన డీజే సౌండ్స్ ఉపయోగించకుండా ఆకతాయి చేష్టలు లేకుండా సంప్రదాయ బద్ధంగా భజనలు, డోలు సన్నాయిలతో, మేళ తాళాలు,డప్పు వాయిద్యాలతో,కోలాటాలతో శోభాయాత్రను ముందుకు తీసుకొనివెళ్లి శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా శోభాయాత్ర నిర్వహించుకొని నిమజ్జనంచేసి గణేషుని కృపకు పాత్రులు కావాలని ఎస్పీ అన్నారు.

## జిల్లాలో వాలీబాల్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తా

**జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వార్ల విజయ్ కుమార్**

**నారాయణపేట టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో వాలీ బాల్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తానని వార్ల విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నారాయణపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా నూతన వాలీబాల్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వాళ్ల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దామోదర్ రెడ్డి, ట్రెజరర్‌గా రఘుతో బాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనం తరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వాళ్ల విజయ్ కుమార్, దామోదర్ రెడ్డి మాట్లాడు తూ నారాయణపేట జిల్లాలో వాలీబాల్ క్రీడను అన్ని విధాల అభివృద్ధి పరిచేం దుకు కృషి చేస్తానన్నారు. సీఎం సహకారంతో మండల స్థాయిలో సైతం క్రీడాకారులకు సౌకర్యవంతంగా వాలీబాల్ కోర్టు నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు. జిల్లాలో రాష్ట్ర జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటే ష్, శ్రీనివాస్ రెడ్డి,వెంకటప్ప, బాలరాజు,సాయినాథ్, అనంతసేన, జగదీష్, నవీన్, పొషల్ వినోద్, మహేష్, అతి శ్రీనివాస్ అమరేష్, అత్తర్ పాషా రాజశేఖర జైపాల్ తో పాటు ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



జిల్లా నూతన వాలీబాల్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకున్న దృశ్యం

## ఆదివాసి ఎరుకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**పెద్దకొత్తపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఆదివాసీ ఎరుకుల కులస్తులు రాజకీయంగా ఎదిగేలా ప్రాధాన్యత కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసిలను తెలంగాణ వచ్చిన తర్వాత గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎరుకుల కులస్తులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన విద్య, ఉద్యోగం, ఉపాధి సంక్షేమ పథకాలు అందక ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా అవకాశాలు అందడం లేదని వాపోయారు. ఎరుకల కులస్తులకు రావాల్సిన హక్కులను సాధించుకునేందుకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## గిరిధారి కన్స్ట్రక్షన్ వెంచర్‌లో వినాయక నిమజ్జన బందోబస్తు

**పరిశీలించిన భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్ "**



ఎస్సైని సన్మానిస్తున్న గణేష్ మంటప సభ్యులు

**మహబూబ్‌నగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామంలోని గిరిధారి కన్స్ట్రక్షన్ వెంచర్‌లో కాలనీ వాసులు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా కాలనీలోని కుటుంబ సభ్యులు, చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భద్రతా బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు తగిన సూచనలు చేశారు. ముఖ్యంగా –నిమజ్జన సమయంలో పిల్లలను వాహనాలకు దగ్గరగా రానీయకూడదని,విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర విగ్రహాలను తరలించకూడదని, ట్రాఫిక్ క్రమశిక్షణ పాటించాలని,మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొనరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్సైని ఘనంగా సన్మానించారు. కాలనీ వాసులు సామరస్యంగా కలిసికట్టుగా ఉంటూ తమ కాలనీని ఒక ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుకోవాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## ఎద్దుల బండిపై గణపయ్య



ఎద్దుల బండిపై వినాయకున్ని నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం

**కృష్ణ,ఆగస్టు31 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా గణేష్ నిమజ్జనవేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.అయితే నారా యణ పేట జిల్లాలోని కృష్ణమండలం గుడేబల్లూరు గ్రామంలోని భక్తులు వినూత్నంగా గణేశుడు శోభాయాత్ర నిర్వహించారు.ఎద్దుల బండిపై గణపయ్యను నిమజ్జనానికి తరలించారు. ప్రస్తుత కాలంలో పల్లెటూర్లలో కూడా గణపతి నిమజ్జనానికి ట్రాక్టర్లు, ర్యాలీలో వినియోగిస్తున్న సంగతి తెలిసిందే.అప్పట్లో చాలా ఏళ్లకిందట గణపతి నిమజ్జనాన్ని ఎద్దులబండి పైనే తీసుకువెళ్ళే వాళ్ళని చెబుతారు.ఈకాలంలో కూడా వినూత్నంగా బసవన్నల బండిపై వినాయకుడిని ఊరేగింపుగా తీసుకుపోవడం మంచి అనుభూతిని కలిగిస్తుందని భక్తుల ఆనందం వ్యక్తం చేశారు.




## 108రకాల పిండివంటలతో నైవేద్యం

వినాయక చవితి సందర్భంగా జడ్చర్ల వాల్మీకి నగర్‌లోని ఇంటర్‌కాలేజీ దగ్గర డైయండ్ యౌత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల్లో భాగంగా 5వ రోజు 108 రకాల పిండి వంటలతో చేసిన ప్రసాదాలను మట్టి కుండలతో వినాయకుడికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాదం మహేష్, ఆకు తోట గోవర్ధన్,నవీన్, సతీష్ ,గోపీ,చిరంజీవి,అనిల్,అరవింద్, రాజేష్, పవన్ ,అమర్ దేవారాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్డోన్నారు. *జడ్చర్ల, ఆగస్టు31,ప్రభాతవార్త,*

# గణనాథునికి సతీ సమేతంగా పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ

**వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలి: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన వినాయక మండపంలో ఆదివారం గణనాథుడి సహస్ర పుష్ప అర్చన పూజ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సతీ సమేతంగా పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కల్పిస్తుందని ప్రజలందరూ సోషల్ మీడియాలో వచ్చే వదంతులు పుకార్లపై అప్రమత్తంగా ఉండాలని అపోహలకు గురి కావద్దని, ఏదైనా సమస్య ఉన్న ఏదైనా సమాచారం



గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ దంపతులు

ఉన్నట్లయితే డయాల్ 100,స్థానిక పోలీసులు సమాచారం అందించాలని ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీసు



వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని కాలనీ వాసులకు జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ పూజ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ సమితి సభ్యురాలు, బండి అపర్ణ వినాయక మండప నిర్వాహకులు కాలనీవాసులు, ఎస్పీ సీసీ, మధు, సూరా రవీందర్, పురుషోత్తంశెట్టి, నరేంద్రచారి, భాస్కర్ నాయక్, గట్టయ్య, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, రవి కుమార్ రెడ్డి, వెంకట్ స్వామి, రామకృష్ణ, కాలనీ మహిళలు అశ్విని, ప్రసన్న, మంజుల, పల్లవి, నేహా, మానస, లలిత, సరస్వతి, భారతి, సూర్య కళ, సరిత, తదితరులు పాల్గొన్నారు.